


www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శనివారం
ఆగస్టు-01-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 202

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4

- వికారాబాద్ డీసీఓ సర్ ఛార్జ్ ఆఫీసర్‌గా నియామకం
- ప్రతి శనివారం కలెక్టరేట్‌లో కోర్టు మాదిరిగా వాదనలు, ప్రతివాదనలు
- మొదటి ఆఫీసర్ లక్ష్మణ్ ఎంక్వయిరీ రిపోర్టులో రూ. 2.26 కోట్ల అవకతవకలు
- హైకోర్టును ఆశ్రయించిన దేవేందర్ రెడ్డి
- మొదటి ఎంక్వయిరీ కొట్టివేసిన కోర్టు
- రెండో ఆఫీసర్ అంజియ్య ఎంక్వయిరీలో రూ. 1.67 కోట్ల ఫ్రాడ్ బయటపడిందంటూ రిపోర్ట్
- ఒకే ఆరోపణ.. ఒకే సొసైటీ.. ఇద్దరు అధికారుల రిపోర్టుల్లో ఏకంగా రూ. 59 లక్షల తేడా
- రాజకీయ కక్షపూరిత చర్యలా? లేక నిజంగానే అక్రమాలు జరిగాయా?




## కోనాపూర్ సొసైటీ

# అక్రమాలలో నిజమెంత!?

వాస్తవ, అవాస్తవాలపై 'సిరి న్యూస్' లోతైన ఇన్వెస్టిగేషన్

సింగిల్ విలేజ్ సహకార సంఘంలో కోట్ల రూపాయల ఫ్రాడ్ సాధ్యమేనా?

(రేపటి సంచికలో మరో కథనం)

మెదక్ జిల్లా రామాయంపేట మండలానికి చెందిన కోనాపూర్ ప్రాథమిక సహకార సంఘం గత కొంతకాలంగా వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. కేవలం ఒకే గ్రామానికి చెందిన సింగిల్ విలేజ్ సొసైటీలో ఏకంగా కోట్ల రూపాయల స్థాయిలో ఫ్రాడ్ జరిగిందనే వార్తలు స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతున్నాయి. అసలు ఈ సొసైటీ అక్రమాలలో ఉన్న నిజమెంత? వ్యాపార లావాదేవీల్లో జరిగిన పొరపాట్లలో వాస్తవ, అవాస్తవాలను వెలికితీసేందుకు 'సిరి న్యూస్' ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి ఈ వరుస కథనాలను పాఠకుల ముందుకు తెస్తోంది.

- (నిఘా విభాగం-సిరిన్యూస్)

3




## గుల్షన్ క్లబ్ అక్రమాలపై

# సంచలనం!

### ఉన్నతాధికారులను కదిలించిన 'సిరి న్యూస్' కథనాలు

- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమగ్ర విచారణ ప్రారంభం
- గుల్షన్ క్లబ్‌కు డీఆర్ఓ నోటీసుల జారీ
- అన్ని అసలు రికార్డులు సమర్పించాలని ఆదేశం
- ఇరవై ఐదు రకాల ఆధారాలు సమర్పించాల్సిందే
- ఐదేళ్ల బ్యాంక్ ఖాతాల లావాదేవీలపై నిఘా
- ఆధారాలు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవు
- నోటీసులను ఖాతరు చేయకుంటే చట్టపరమైన విచారణలు
- అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'సిరి న్యూస్'
- కలెక్టర్ ఆదేశాలతో వేగవంతమైన విచారణ ప్రక్రియ

2

మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ గుల్షన్ క్లబ్ అక్రమాలు, నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలపై 'సిరి తెలుగు దినపత్రిక' వేదికగా వరుస కథనాలు వెలువడిన విషయం విదితమే. ఈ కథనాలకు జిల్లా పాలనా యంత్రాంగంలో చలనం వచ్చింది. 'సిరి న్యూస్' ప్రచురించిన కథనాలపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్, క్లబ్ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశిస్తూ ప్రొసీడింగ్స్ నెం. A1/1038/ 2026, తేదీ: 24072026 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ఏర్పాటైన ప్రత్యేక విచారణ కమిటీ గుల్షన్ క్లబ్, సిక్స్ మెన్ కమిటీకి అధికారికంగా సమన్లు, నోటీసులు జారీ చేసింది.

- (ప్రత్యేక ప్రతినిధిసిరి న్యూస్)

# పిల్లుట్ల చోరీ కేసులో దొంగ అరెస్టు

## తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్

**తూప్రాన్, జులై 31 (సిరి న్యూస్)** తూప్రాన్ సర్కిల్ పరిధిలోని శివం పేట మండలం పిల్లుట్ల గ్రామంలో తాళం వేసిన ఇంట్లో జరిగిన దొంగ తనం కేసులో నిందితుడి అరెస్ట్ చేసినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన బబ్బురి శ్రీశైలం ఇంట్లో ఎవరూ లేని సమ యంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇం టి తలుపుల తాళాలు తీసి లోపలికి ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగులగొట్టి అందులో ఉన్న సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు, 99 తులాల వెండి వస్తువులు, కొంత నగదును దొంగిలించినట్లు తెలిపా రు. బాధితుడు శ్రీశైలం ఇచ్చిన ఫిర్యా దు మేరకు శివంపేట ఎస్ఐ మ ధుకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు. గతంలో నేర చరిత్ర ఉన్న అనుమానితులపై నిఘా ఉంచిన పోలీసులు పిల్లుట్ల గ్రామా నికి చెందిన బబ్బురి గోపాల్ ను అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో నిందితుడు నేరం అంగీకరించినట్లు చెప్పారు. మద్యం జల్సాలకు అలవాటుపడి డబ్బులు సరిపోక సుల భంగా డబ్బు సంపాదించడం కోసం ఈ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. కేసును వేగవంతంగా ఛేదించి దొంగిలించిన రూ. 15 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు స్మార్ట్ ఫోన్, నగదు రూ.2,500 స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. తూప్రాన్ సిఐ వెంకట్ రాజా గౌడ్, శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గోవర్దన్, వెంకటే, కృష్ణ, మహేందర్, శేఖర్, గట్టేష్ లను డిఎస్పి నరేందర్ గౌడ్ అభినందించారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు.

